## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 209 | మంగళవారం 4 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# మళ్లీ తెలంగాణలో ఆ వ్యవస్థ

## సాధ్యాసాధ్యాలపై అధికారుల్లో సందేహాలు

## మళ్లీ 'బ్లాక్ లెవల్' గ్రామీణ పరిపాలన!

- ఎంపీడీవోల ద్వారా అన్ని శాఖల కార్యక్రమాల పురోగతి పర్యవేక్షణకు తాజాగా సీఎం ఆదేశాలు
- టీచర్లు, ఇతర వ్యవస్థలు వారికే రిపోర్ట్ చేసేలా చర్యలు చేపట్టనున్న ప్రభుత్వం
- 1985కు ముందు ఉమ్మడి ఏపీలోనూ బీడీవో వ్యవస్థ ద్వారానే అన్ని పనుల నిర్వహణ
- మెజారిటీ రాష్ట్రాల్లో బ్లాక్ డెవలప్‌మెంట్ వ్యవస్థ ద్వారానే అభివృద్ధి కార్యక్రమాలు.. గతంలో 2,3 మండలాలకు ఇన్‌చార్జీగా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు




హైదరాబాద్

తెలంగాణలో మళ్లీ గతంలోని 'బ్లాక్ లెవల్'గ్రామీణ పరిపాలనకు రంగం సిద్ధమవుతోందా ? ముఖ్యంగా మండలాల స్థాయిలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలపై పర్యవేక్షణ అనేది పాత పద్ధతుల్లో సాగనుందా ? ఈ ప్రశ్నలకు ప్రభుత్వవర్గాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. 1985లో మండల వ్యవస్థ - మిగతా3లో

## ప్రధాని వీడియో తొలగింపునకు

# జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పాలి

- మెటాతో పార్లమెంటరీ ప్యానెల్ చీఫ్
- అభ్యంతరకరమైన ఇతర కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అలాగే ఉంచి ఈ వీడియోపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకున్నారు? అని మెటా అధికారులను ప్రశ్న
- "ప్రధాని వీడియోను ఎందుకు తొలగించారు? ఇందుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
- క్షమాపణలు చెబితే సరిపోదని బాధ్యత వహించాలని ఎంపీలు చెప్పినట్లు తెలుస్తోంది







## 19 మందితో కర్ణాటక మంత్రివర్గ విస్తరణ

- సీఎం డీకేతో కలిపి 33కు చేరిన మంత్రివర్గ సభ్యులు
- కార్యక్రమానికి హాజరుకాని సిద్ధరామయ్య

# రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రండి

- ప్రపంచ దేశాలతో పోటీపడేలా తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం
- పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి ఉంటాం
- 'ఆటా' మహాసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్

పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు పెట్టుబడులతో రావాలని ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్), ఎన్నారైలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ బాల్టిమోర్‌లో జరిగిన 19వ ఆటా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవాసులనుద్దేశించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసుల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ హోదా కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వారు సంపాదించిన విజ్ఞానం, అనుభవాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగించాలని కోరారు. పారిశ్రామికంగా, సామాజికంగా చేపట్టే ప్రతి కార్యక్రమంలో మీ వెన్నంటి - మిగతా3లో



# బీజేపీ కంచుకోట కూలడానికి కారణాలివే

రాజకీయ చాణక్యుడి మాస్టర్ స్ట్రోక్.. బిహార్‌లో మారిన లెక్కలు!

30 ఏళ్ల బీజేపీ ఆధిపత్యానికి చెక్ పెట్టిన జన్ సురాజ్ పార్టీ


బీజేపీ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పీకే ఘనవిజయం

ప్రత్యక్ష రాజకీయాల్లో బోణీ కొట్టిన ఎన్నికల వ్యూహకర్త

## అయోమయంలో


# ఆరోగ్యశాఖ

- వైద్య, ఆరోగ్యశాఖలో ఇన్‌చార్జీల రాజ్యం
- కీలక హెచ్ఓడీ పోస్టులు ఖాళీ.. నిర్ణయాల్లో జాప్యం
- టీవీవీపీ కమిషనర్ పదవీ విరమణ చేసి రెండు నెలలు..
- ఆయుష్, నర్సింగ్ రిజిస్ట్రార్‌కు పూర్తిస్థాయి అధిపతులు కరువు



హైదరాబాద్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ లో పాలనాపరమైన స్తబ్దత నెలకొంది. ప్రజ లకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ పరంగా భారీగా నిధులు కేటా యిస్తూ కొత్త ఆస్పత్రులు, వైద్య కళాశా లలు, సూపర్ స్పెషాలిటీ సేవలను విస్తరి స్తుంటే.. కీలక విభాగాలకు పూర్తిస్థాయి అధి పతులు లేకపోవడం వల్ల నిర్ణయాల ప్రక్రి య మందగిస్తోంది. - మిగతా3లో



## ఇక్రిశాట్‌కు క్రిస్పర్ కాస్9

- ఉచితంగా దీర్ఘకాలిక లైసెన్స్ ఇచ్చిన అమెరికా సంస్థలు
- సరికొత్త జన్యు సవరణ వంగడాల రూపకల్పనకు మార్గం సుగమం
- స్వల్ప వ్యవధిలోనే క్షేత్రస్థాయికి కొత్త వంగడాలు

## గ్రీన్‌ఫీల్డ్..

# రయ్ రయ్

- ఖమ్మం--దేవరపల్లి హైవేపై రాకపోకలకు అనుమతి
- 2017లో డీపీఆర్, రూ.3,573 కోట్లతో నిర్మాణం
- హైదరాబాద్ నుంచి రాజమండ్రి, వైజాగ్‌కు సులభంగా ప్రయాణం
- ఇతర మార్గాలతో పోలిస్తే తగ్గనున్న దూరాభారం




ఖమ్మం

ఖమ్మం--దేవరపల్లి నేష నల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తిస్థాయిలో అందు బాటులోకి వచ్చింది. ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు 165 కి.మీ మేర నిర్మించిన ఈ రహదారి ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద మొదలై ఏపీలోని రాజమండ్రి సమీపాన ఉన్న దేవరపల్లి వద్ద ముగు స్తుంది. 2017లో ఈ ప్రాజెక్టుకు రూ.3,573 కోట్లతో కేంద్రం ద్వారా అనుమతులు మంజూరయ్యాయి. ఈ రహ దారి నిర్మాణంతో ఏపీ వెళ్లే వారికి సుమారు 100 కి.మీ. కలిసి రానుంది. చిన్నచిన్న పనులు మినహా నిర్మా ణం పూర్తవడంతో ఇన్నాళ్లు వైరా మండలం సోమవరం నుంచే అనుమతించిన వాహనా లను ఆగస్టు 1నుంచి - మిగతా3లో

# తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబనికి చిన్న నాటి స్నేహితుల చేయుత.

**జక్కి అశోక్ కుటుంబానికి రూ.2.01 లక్షల ఆర్థిక సహాయం.**

**రన్ న్యూస్ :ఆగస్ట్. 3.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ కాశీబుగ్గ 20వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జక్కి అశోక్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు, బి. టెక్.క్లాస్‌మేట్స్ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అశోక్, దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ దుకాణం,నిర్వహించేవారు. అయితే వ్యాపారంలో అప్పులు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. అశోక్ కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు, క్లాస్‌మేట్స్ గత నెలలోనే రూ.75 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అమెరికాలో ఉన్న స్నేహితులు, కిట్స్ కళాశాల బి. టెక్.మిత్రులు, స్థానిక స్నేహితులు కలిసి "స్నేహితుల దినోత్సవం "సందర్భంగా సోమవారం మరో రూ.2.01 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ భార్య, కుమారుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల బి. టెక్.మిత్రులు, కాశీబుగ్గ చిన్ననాటి స్నేహితులు, బి. ఆర్. ఎస్ నాయకులు, మాజీ ఆర్. టీ. ఏ.సభ్యులు ,గోరంటల మనోహర్, రామకృష్ణ, చల్లా వేణుగోపాల్, ఊరుగొండ రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి జాక్కీ అశోక్



కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపడం జరిగింది.

## జార్లపాలెం--చెరువుకొమ్ముపాలెం నూతన బీటీ రోడ్డు, కాజ్‌వే ప్రారంభం



**అద్దంకి, ఆగస్టు 3 (రన్ న్యూస్):** అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా జార్లపాలెం నుంచి చెరువుకొమ్ముపాలెం వరకు రూ.1 కోటి వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును, అలాగే చెరువుకొమ్ముపాలెం వద్ద రూ.30 లక్షలతో నిర్మించిన కాజ్‌వేను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు, రవాణా సదుపాయాలు కల్పించినప్పుడే అభివృద్ధి ప్రతి ఇంటికీ చేరుతుందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలమయమైన రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ముగింపు పలుకుతూ, పల్లెపల్లెల్లో నాణ్యమైన బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు.

## దూరాన్ని లెక్కచేయని అభిమానం..!

**పెద్ది పై అభిమానం తో ఖమ్మం నుండి తరలి వచ్చి నివాళులు అర్పించిన అభిమానులు.**



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణవార్తను,అంతిమయాత్రను టీవీ లలో చూసి కలత చెందిన ఆయన అభిమానులు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ నాయకులు, అభిమానులు సోమవారం నాడు నల్లబెల్లి లోని వారి నివాసానికి వచ్చి ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.పెద్ది లాంటి నాయకుడు మన మధ్య లేకపోవటం బాధాకరమని,ఆయన మరణ వార్త తమను ఎంతో కలచివేసిందని అలాంటి నాయకునికి నివాళులు అర్పించాలని ఇంత దూరం వచ్చినట్టు వారు తెలిపారు.

## రాళ్లపురం విద్యార్థులకు కొత్త దుస్తుల పంపిణీ



**చర్ల, ఆగస్టు 3(రన్ న్యూస్):** సమాజ సేవలో భాగంగా నిరంజన్--సౌజన్య దంపతులు చర్ల మండలంలోని రాళ్లపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొత్త దుస్తులను పంపిణీ చేసి అభినందనలు అందుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులు కొత్త దుస్తులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ సందర్భంగా నిరంజన్--సౌజన్య దంపతులు మాట్లాడుతూ, గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన దుస్తులు, ఇతర మౌలిక సౌకర్యాల కొరత గురించి తమ మిత్రుడు మద్ది లక్ష్మీనరసింహారెడ్డి ద్వారా తెలుసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. చిన్నారులకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. విద్యే గ్రామీణాభివృద్ధికి పునాది అని, విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ అవసరమైన వారికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్ల మండల యువ నాయకులు బోరా పెద్దిరెడ్డి, పరిటాల సంతోష్ మాట్లాడుతూ, విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. నిరంజన్--సౌజన్య దంపతులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. దుస్తులు అందుకున్న విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, సమాజంలోని మరింత మంది దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు షబీనా, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, గడ్డం సాయి, సృజన్, కొట్టే నవీన్, మూషిక ప్రవీణ్, బాలరాజు, అంగయ్య, భీమయ్య, ఉంగయ్య, గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు పలువురు యువకులు పాల్గొన్నారు.

## కేసముద్రం లోని గుడుంబా కేంద్రాలపై దాడులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్నెం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** తేదీ 03.08.2026 న వరంగల్ డిప్యూటీ కమిషనర్ దత్తురాజు గౌడ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్ ఆదేశాలు మరియు మహబూబాబాద్ కరంచంద్ ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ని తండ, ఎన్టీఆర్ నగర్, కట్టుకాలువ తండ, బ్రహ్మంగారిగుడి తండ, కొత్తూరు మరియు ఇనుగుర్తి మండలం లాలు తండ లలోని నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో తొమ్మిది కేసు నమోదు చేసి, తొమ్మిది మందిని అదుపులోకి తీసుకోవటం జరిగింది, 30 లీటర్ల నాటు సారాను, 20 కిలోల బెల్లం, 5 కిలోల పటిక ను స్వాధీనం చేసుకోవటం జరిగింది అలాగే 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయటం జరిగింది. కేసులు నమోదు చేయబడిన వారి వివరములు వరుసగా బానోత్ సరస్వతి, ఆంగోత్ విజయ భానోత్ బద్రి, భానోత్ బద్రి, నూనె ముత్తమ్మ, జాటోత్ బంగారి,బానోతుగాయి, వాంకుడోత్ సోనీ, మరియు భానోత్ సునీత. వీరిలో ఏడుగురిని కేసముద్రం తాసిల్దారు గారి ఎదుట బైండోవర్ చేయడం జరిగినది.ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు నాగయ్య,చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మహబూబాద్ ఇన్స్పెక్టర్ నీరజ, ఎస్సై కిరీటి, గూడూరు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్ బిక్షపతి ఎస్సై ఎస్ రాజేశ్వరి, ట్రైని ఎస్సై ఎస్ సంతోష్ అలాగే కాజీపేట స్టేషన్ ఎస్ఐ తిరుపతి గార్లు మరియు వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి తెలిపారు.

## ప్రజల వినతులు సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ సత్య శారద.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిని సత్వరమే పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావును వెంటనే అరెస్టు చేయాలి

**కరకగూడెం మహిళా కాంగ్రెస్ డిమాండ్**



**కరకగూడెం, ఆగస్టు 3 (రన్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావుపై నమోదైన కేసుపై స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో రేగ కాంతారావుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69, 351(2) కింద కేసు నమోదు కావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తిపై మహిళను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు రావడం మహిళా సమాజానికి అవమానకరమని విమర్శించారు. మహిళల భద్రత గురించి మాట్లాడే నైతిక హక్కు ఇటువంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి లేదని అన్నారు. మహిళల ఓట్లతో గెలిచి ప్రజా జీవితంలోకి వచ్చిన నాయకులు మహిళల గౌరవాన్ని కాపాడాల్సిందిపోయి, ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళల గౌరవాన్ని కించపరిచే వారిని మహిళా సమాజం ఎన్నటికీ సహించదని, ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ నైతిక బాధ్యత వహించి రేగ కాంతారావును వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మహిళా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా మాజీ అధ్యక్షురాలు చందా రత్నమ్మ, కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, చిరుమల్ల సర్పంచ్ కొమరం సుగుణ, గొల్లగూడెం సర్పంచ్ ఎల్లబోయిన ముత్తమ్మ, చొప్పాల సర్పంచ్ తోలేం సావిత్రి, మండల మహిళా నాయకురాలు పూణెం శ్యాం కుమారి, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలను సాంస్కృతిక శిక్షణ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి



**గుంతకల్, ఆగస్టు 3:** రన్ న్యూస్ ప్రతినిధి దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలను సాంస్కృతిక శిక్షణ కేంద్రాలుగా అభివృద్ధి చేసి, సంప్రదాయ కళల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక విధానం రూపొందించాలని జనతా వారధి డివిజన్ కన్వీనర్, బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జీలకర్ర విక్రమ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవోకు బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఉచిత సాంస్కృతిక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, భజన, కోలాటం, కూచిపూడి, భరతనాట్యం, హరికథ, యక్షగానం, చెక్కభజన, ధింసా, బుర్రకథ తదితర కళారూపాల్లో శిక్షణ ఇవ్వాలని కోరారు. స్థానిక కళాకారులను పార్ట్‌టైమ్ శిక్షకులుగా నియమించి గౌరవ వేతనం చెల్లించడంతో పాటు, శిక్షణ పూర్తిచేసిన వారికి ధ్రువపత్రాలు అందించి ఆలయ ఉత్సవాల్లో ప్రదర్శన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కి విన్నపం

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన పాపయ్యపేట డప్పు కళాబృందం.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయిన పాపయ్యపేట డప్పు కళాబృందం వారు నియోజక వర్గానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఫోటోకి ఘణమైన కన్నీటినివాళులు అర్పిస్తూ ఆయన నాయకత్వాన్ని మేము వీడలేము అని కన్నీటి పర్యంతం అయ్యారు. నిజమైన ఉద్యమకారుడు భౌతికంగా దూరమైనా, అతను రగిలించిన ఆశయాల మంటలు ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఆరిపోవు.""మరణం ప్రతి జీవికీ సహజమైనదే, కానీ ఒక మంచి కారణం కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడుతూ ప్రాణాలర్పించడం మరణానికి కూడా వన్నె తెస్తుంది.""గొప్ప వ్యక్తులు మరణించరు, వారి ఆశయాలు తరతరాలకూ ప్రజలను నడిపిస్తూనే ఉంటాయి.""ఒక ఉద్యమకారుని గొంతును అనగదొక్కవచ్చు, కానీ అతను చాటిన సత్యాన్ని ఏ మరణమూ ఓడించలేదు.". ఈ కార్యక్రమంలో పాపయ్యపేట డప్పు కళాకారులు పెరుక బాబు, పెరుక అశోక్, పెరుక వంశీ, పెరుక అనిల్, కన్నం సత్య,అక్కేల్లి చోటు, దామెర ప్రభు, గణేష్,శ్రీను, సదయ్య, ప్రకాష్, జన్ను రమేష్ మరియు నియోజక వర్గ నాయకులు పాల్గొనడం జరిగింది.మాత్రం అందరికీ సమాన అవకాశాలే కల్పిస్తున్నామని చెబుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అంతర్గత విభేదాలను సమన్వయం చేసి పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తుందా? లేక విభేదాలు మరింత ముదిరి ప్రతిపక్షాలకు రాజకీయ అవకాశంగా మారతాయా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ ఐక్యత, నాయకత్వ సమన్వయం వంటి అంశాలే కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశాలుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "కలం నిజం వైపు నడిస్తే, సమాజం మార్పు వైపు అడుగులు వేస్తుంది."చెప్పాల్సింది చాలా ఉంది...చదవాల్సింది ఇంకా మిగిలే ఉంది.

## ప్రవాసులారా..మూలాలను మర్చిపోవద్దు!..

**ప్రపంచంతో పోటీపడే తెలంగాణ నిర్మాణంలో ఎన్నారైలు భాగస్వాములు కావాలి.**

**ఆటా మీటింగ్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** విదేశాల్లో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రవాస భారతీయులు తమ విజ్ఞానం, అనుభవం, మేధస్సును సొంత రాష్ట్రం, పుట్టిన ఊర్ల అభివృద్ధికి వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు.అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆట) జాతీయ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఇరువురు, తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే కృషిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని కోరారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని తెలిపారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లేందుకు పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.ప్రవాస భారతీయులు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. "సింగిల్ విండో విధానంతో అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేస్తాం. మీరు చేపట్టే ప్రతి పారిశ్రామిక, సామాజిక కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో ఒక్కో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్'ను 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ విద్యా విప్లవంలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోందని , ప్రపంచంలో ఎక్కడ ఉన్నా అర్హులైన తెలంగాణ వాసులందరూ ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రచ్చకు ఎక్కుతున్న కాంగ్రెస్ వర్గ పోరు...!

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 2.** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతున్న వేళ, పార్టీలో అంతర్గత విభేదాలపై రాజకీయ వర్గాల్లో, మీడియా వేదికల్లో చర్చలుముమ్మరమవుతున్నాయి. ముఖ్యంగా అధికార, సంస్థాగత పదవుల కేటాయింపులు, నాయకత్వ సమన్వయం, పాత--కొత్త కాంగ్రెస్ క్యాడర్ మధ్య నెలకొన్న అసంతృప్తి వంటి అంశాలు పార్టీలో చర్చనీయాంశాలుగా మారాయి. కొంతమంది సీనియర్ నాయకుల మధ్య రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతుండగా, వాటిని అధిష్ఠానం ఎలా సమన్వయం చేస్తుందన్న ఆసక్తి కార్యకర్తల్లో కనిపిస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచనలకు సంబంధించి కూడా మీడియాలో వివిధ కథనాలు వెలువడుతున్నాయి. అయితే వీటిపై పార్టీ అధికారికంగా స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన శాఖకు సంబంధించిన కొన్ని అంశాలపై చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ చర్చకు దారితీశాయి. అదే సమయంలో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు నిర్వహించిన సమావేశం, విడుదలైన వీడియో పార్టీ అంతర్గత అసంతృప్తిని బహిర్గతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ సహా ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు ప్రాధాన్యం పెరుగుతోందని, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న పాత కాంగ్రెస్ కార్యకర్తలకు తగిన గుర్తింపు దక్కడం లేదని కొందరు నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కొత్తగా చేరిన నాయకులు మాత్రం ఈ విమర్శలను ఖండిస్తూ పార్టీ బలోపేతమే తమ లక్ష్యమని చెబుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనూ స్థానిక నాయకుల మధ్య రాజకీయ విభేదాలపై చర్చలు కొనసాగుతున్నాయి. తుంగతుర్తి, మిర్యాలగూడ, భువనగిరి, ఆలేరు, కోదాడ, దేవరకొండ, నకిరేకల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కాంగ్రెస్ నాయకత్వంపై కార్యకర్తల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సాగుతున్నాయి .తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్‌లో చేరికలు పెరగడంతో "పాత కాంగ్రెస్ -- కొత్త కాంగ్రెస్" అనే చర్చ మరింత బలపడింది. దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని ఒక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తుండగా, మరో వర్గం మాత్రం అందరికీ



సమాన అవకాశాలే కల్పిస్తున్నామని చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? అంతర్గత విభేదాలను సమన్వయం చేసి పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తుందా? లేక విభేదాలు మరింత ముదిరి ప్రతిపక్షాలకు రాజకీయ అవకాశంగా మారతాయా? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ పనితీరు, పార్టీ ఐక్యత, నాయకత్వ సమన్వయం వంటి అంశాలే కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశాలుగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "కలం నిజం వైపు నడిస్తే, సమాజం మార్పు వైపు అడుగులు వేస్తుంది."చెప్పాల్సింది చాలా ఉంది...చదవాల్సింది ఇంకా మిగిలే ఉంది.

## తల్లిపాల వారోత్సవాలు తొలిముద్ద కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్.



**బూర్గంపాడు ఆగస్టు 3 రన్ న్యూస్ ప్రతినిధి.** సారపాక మేజర్ గ్రామపంచాయతీ బసప్ప క్యాంపు అంగన్వాడి స్కూల్ నందు ఈరోజు అనగా 3 8 2026 నా తల్లిపాల వారోత్సవాలు తొలిముద్ద మరియు పిల్లలకు యూనిఫార్మ్ కార్యక్రమం ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సారపాక సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్ మూడవ వార్డు నెంబర్ బాలి కనక రత్నం నాలుగో వార్డు నెంబర్ పిల్లి గౌరీ మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి అలాగే స్థానికులు ఎస్కే లఫా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లాల్ మహమ్మద్ దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కందుల సుజాత లీగల్ అడ్వైజర్ పర్వీన్ మరియు స్థానిక ఆశా వర్కర్ ప్రమీల అంగన్వాడి టీచర్ బానోత్ మంగమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది సర్పంచ్ అంగన్వాడి స్కూల్ అభివృద్ధి గురించి మౌలిక సదుపాయాల గురించి క్రమశిక్షణ గురించి మాట్లాడడం జరిగింది అలాగే మూడు నెలల్లో కొత్త అంగన్వాడి ప్రారంభం అవుతుంది అని తెలియజేయడం జరిగింది తొలిముద్ద పిల్లలకు తినిపిస్తూ మంచి మాటలు చెబుతూ పిల్లలతో కాసేపు గడపడం జరిగింది అలాగే మూడో వార్డు నెంబర్ బాలిక రత్నం తల్లిపాల వారోత్సవాలు తొలిముద్ద ఒక స్త్రీ ప్రెగ్నెంట్ తో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టాలి అందులో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది అని తెలియజేశారు పౌష్టికాహారం గురించి తెలియజేశారు మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి ఇంకా ముమ్మందు కూడా ఇలాంటి కార్యక్రమాలు జరిపించాలి మనకి సర్పంచ్ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారు అలాగే మా యొక్క సహకారం కూడా ఉంటుంది ట్రస్ట్ వాళ్ల సహకారం దిశ వారి సహకారం ఉంటుంది అని తెలియజేయడం జరిగింది అలాగే స్థానిక అంగన్వాడి టీచర్ మరియు ఆశ వర్కర్ ప్రమీల తల్లి బిడ్డల యొక్క ఆరోగ్యం గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి సర్పంచ్ గారికి మరియు వార్డ్ నెంబర్ బాలి కనక రత్నం గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము స్థానికులు మరియు పెద్దలు తల్లులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## ఆదివాసి అన్ని సంఘాల సన్నాహ సమీక్ష సమావేశం..-

ం- నల్లబోయిన లక్ష్మణ్ దొర..

**మంగపేట. ములుగు జిల్లా. ఆగస్టు. 03 ( రన్ న్యూస్ ) –** ములుగు జిల్లా మంగపేట మండలం మంగపేట తహసిల్దార్ ఆవరణలో అన్ని ఆదివాసి సంఘాల సన్నాహ సమీక్ష సమావేశం జరపడం జరిగింది ఈ సమావేశంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా మంగపేట మండలంలో భారీ ఎత్తున ఆదివాసి ప్రపంచ దినోత్సవం జరుపుకోవాలని ఆదివాసి అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది ఈ సన్నాహ సమీక్ష సమావేశంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి మంగపేట మండలంలో జరిగే ఆదివాసి ప్రపంచ దినోత్సవనాకి ఆదివాసీ ఊరు ఊరు గ్రామ గ్రామాలు గూడెం గూడెంలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడం అన్ని ఆదివాసి సంఘాలు



కోరడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు. నల్లెబోయిన లక్ష్మణ్ దొర. జిల్లా మీడియా కన్వీనర్ ఎట్టి సారయ్య దొర. ఆదివాసి ఉద్యోగుల సంఘం గొప్ప సమ్మారావు. అధ్యక్షులు కొండా చెంచయ్య.ఆదివాసీ మన్య సీమ పరిరక్షణ సమితి డోలి దెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు గొప్ప చంద్రం. తోలెం సౌమ్య. ఇర్ప అరుణ. ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కుర్సం రమేష్. జిల్లా ప్రచార కార్యదర్శి సోయం ఈశ్వరయ్య. డివిజన్ అధ్యక్షులు పోదేం నాగేశ్వర్ రావు. మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తోలెం రామకృష్ణ. కొప్పుల నవీన్. బోడెబోయిన శ్రీనివాస్ తదితరులు పాలొగొన్నారు

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో కొత్త ట్విస్ట్...

మరో మహిళతోనూ సంబంధం.

దర్యాప్తులో సంచలన నిజాలు!..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో కీలక పురోగతి. నిందితుడి గదిలో కత్తి, రెండు ప్రేమలేఖలు స్వాధీనం. ఏపీకి చెందిన వివాహితతో సంబంధం ఉన్నట్లు గుర్తింపు. బాధితురాలిని కలిసిన తర్వాత ఉదయ్‌కు దూరమైన వివాహిత. నిందితుడిని కస్టడీకి కోరనున్న పోలీసులు. తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణిపై వేధింపుల కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగర మహిళా భద్రతా విభాగం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ నేతృత్వంలో సాగుతున్న విచారణలో నిందితుడి విపరీత ప్రవర్తన, ఇతర సంబంధాలపై కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. కేసులో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం పోలీసులు అశోక్‌నగర్‌లోని ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌తో పాటు ఒక కత్తి,వేర్వేరు చేతిరాతలతో ఉన్న రెండు ప్రేమలేఖలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖల ఆధారంగా ఆరా తీయగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వివాహితతో ఉదయ్‌కు సన్నిహిత సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## భారీ వర్షాలు...ఇళ్ల నుంచి బయటకు రావద్దు

: సీపీ సజ్జనార్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** భారీ వర్షాలు...ఇళ్ల నుంచి బయటకు రావద్దు అని సీపీ సజ్జనార్ సోమవారం రాత్రి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ వీసీ సజ్జనార్ సూచించారు. అత్యవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు చేయవద్దని,ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బయట ఉన్నవారు వర్ష తీవ్రత పెరిగేలోపే పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని, నీరు నిలిచిన రహదారులు, లోతట్టు ప్రాంతాల గుండా ప్రయాణాలు చేయవద్దని పేర్కొన్నారు.


## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం..

నూతన గ్రామ కమిటీల ఏర్పాటు



**కరకగూడెం, ఆగష్టు 3(రన్ న్యూస్):** ప్రజలకు మరింత చేరువయ్యే బలమైన గ్రామ కమిటీల నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు కార్యక్రమం కొనసాగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం తుమ్మలగూడెం, చొప్పాల గ్రామ పంచాయతీల్లో పర్యటించిన ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు గ్రామ స్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, చొప్పాల సర్పంచ్ తోలెం సావిత్రి, ఉప సర్పంచ్ కుమ్మరి సమ్మయ్య, సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య, కోర్స బుచ్చయ్య, మండల నాయకులు తోలెం నారాయణ, తోలెం కృష్ణ, గోగు కిరణ్, గాంధర్ల నరేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ స్టర్ ఎన్ కౌంటర్!..




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్నెం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** జార్ఖండ్ కు చెందిన మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ సుజిత్ సిన్హా, పోలీసుల ఎన్‌కౌంటర్ లో మృతి చెందాడు, ఆదివారం రాత్రి సుజిత్ ను సాహిబ్‌గంజ్ డివిజనల్ జైలు నుంచి ధన్‌బాద్,కు తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసు కుంది. మార్గమధ్యలో సుజిత్ మరుగుదొడ్డికి వెళ్లాలని కోరడంతో పోలీసులు వాహనం ఆపారు. అదే అదనుగా భావించిన అతడు ఓ పోలీసు వద్ద ఉన్న రైఫిల్‌ను లాక్కొని చీకట్లోకి పరుగెత్తాడు. పోలీసులు అతడిని వెంబడించడంతో వారిపైకి కాల్పులు జరిపాడు. దాంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతడిపై ఎదురు కాల్పులు జరిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సుజీత్‌ను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటన అనం తరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. జైల్ ఉన్నతాధికారులు అక్కడికి చేరుకుని ఘటనపై సమీక్ష నిర్వహించారు. సుజిత్ సిన్హాపై హత్యలు, వసూళు,, ఇతర నేరాలకు సంబంధించిన అనేక కేసులు నమోదై ఉన్నాయి. చాలా కాలంగా అతడు జార్ఖండ్ పోలీసుల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు.

## ముఖ్యమంత్రి విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటే మేము అందరం బాధపడ్డాము.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** ఎక్కడో అమెరికాలో ఐటీ రంగంలో మన పిల్లలు ప్రపంచాన్ని శాసిస్తుంటే, ఆ ఇంజనీర్లను పట్టుకొని క్రిమినల్ వేస్ట్ అనడం ఏంటి?..అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడం క్రిమినల్ వేస్ట్ !..రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పంచిన గ్యారెంటీ కార్డులు,13 డిక్లరేషన్లు అవి క్రిమినల్ వేస్ట్ !..కరువు సమయంలో వందల టీఎంసీల నీళ్లను కిందకు వదిలేయడం క్రిమినల్ వేస్ట్ !..ప్రగతి భవన్ ఉండగా రూ.200 కోట్లతో జూబ్లీహిల్స్ ప్యాలెస్ కట్టడం క్రిమినల్ వేస్ట్ !..రూ.200 కోట్లతో అందాల పోటీ, మెస్సీతో ఫుట్‌బాల్ ఆడడానికి రూ.100 కోట్లు పెట్టడం క్రిమినల్ వేస్ట్ !..కేసీఆర్ ని తిట్టడానికి మాత్రమే ప్రజల డబ్బుతో బహిరంగ సభలు పెట్టడం క్రిమినల్ వేస్ట్..!ఇంజనీర్లను ఇన్సల్ట్ చేసే అధికారం నీకు ఎక్కడిది?..నాకు తెలుసు, నువ్వు కూడా కాపీ కొట్టే పాసై ఉంటావు కానీ కేటీఆర్ పూస గుచ్చి చెప్పారు.

## ఇంటర్ మార్కుల మెమోలు ఇకపై చిరగవు, తడవవు!..




**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** ఇంటర్ మార్కుల మెమోలు ఇకపై చిరగవు, తడవవు!.. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థుల మార్కుల మెమోలను ఇకపై మరింత మన్నికగా ఉండేలా ప్రత్యేక నాన్-టియరబుల్ టెక్నాలజీతో అందిస్తోంది. ఈ విద్యా సంవత్సరం నుంచి వర్షాలు,నిర్లక్ష్యం వల్ల సర్టిఫికెట్లు దెబ్బతినే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ప్రత్యేక సింథటిక్ షీట్‌పై డిజిటల్ ప్రింటింగ్‌తో రూపొందించే ఈ మెమోలు సులభంగా చిరిగిపోవు, నీటిలో తడిసినా దెబ్బతినవు. సుమారు నాలుగు లక్షల మంది ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు ఈ కొత్త మెమోలు ఆగస్టు 15లోపు అందనున్నాయి.

## మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యకు ఘన నివాళులు



**భద్రాచలం, ఆగష్టు 3(రన్ న్యూస్):** భద్రాచలం మాజీ శాసనసభ్యులు, దివంగత శ్రీ సున్నం రాజయ్య గారి 6వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పొదెం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవనే పరమావధిగా భావించి నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలు భద్రాచలం ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పదవిని ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, స్వార్థరహిత రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు సున్నం రాజయ్య అని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు, ప్రజల పట్ల ఉన్న ప్రేమ భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆ మహానేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఆయన అందించిన సేవలను చిరస్మరణీయంగా స్మరించుకుంటూ వినమ్ర నివాళులు అర్పిస్తున్నట్లు పొదెం తెలిపారు.

# వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 2.** జిల్లాలోవనమహోత్సవం--2026 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి, శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా మొక్కలు నాటి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) నిఖిలతో కలిసి జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ (డీఎల్ఎంసీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా మొక్కల నాటకం, లక్ష్యాల సాధన, జియో ట్యాగింగ్ పురోగతి, మొక్కల సంరక్షణ చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.జిల్లాకు ఈ ఏడాది 25,51,248 మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటివరకు 7,27,612 మొక్కలు నాటడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.టార్గెట్ పూర్తి చేయని అధికారులను అందుకు గల కారణాలను తెలుసుకుని నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నాటిన ప్రతి మొక్క మనుగడను నిర్ధారించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.మొక్కల జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి మొక్కను తప్పనిసరిగా నమోదు చేయాలని, వాటి సంరక్షణపై సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని శాఖలన్నీ రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో సమన్వయంగా పనిచేయాలని, మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి,డిఆర్డిఓ నాగపద్మజా, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ముఖ్యఅతిథిగా

జోన్ 2 ఇంచార్జ్ దాగిళ్ళ దయానంద్




**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా గ్రామ గ్రామాన బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడం మరియు కమిటీల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలపై పోరాటం: స్థానిక ప్రజా సమస్యలపై స్పందిస్తూ, బహుజనుల దళితుల, గిరిజనుల మరియు వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు నూతన నాయకులకు స్వాగతం: పార్టీలోకి కొత్తగా వచ్చిన నాయకులను మరియు కార్యకర్తలను సాదరంగా ఆహ్వానిస్తూ వారి సేవలను పార్టీ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా హనుమకొండ భూపాల్ పల్లి ములుగు జిల్లాల అధ్యక్షులు నాలుగు జిల్లాల నియోజకవర్గ అధ్యక్షులు ఇన్చార్జులు బి .ఎస్.పి నాయకులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై ఆరోపణలు రాజకీయ కక్షసాధింపులో భాగమే

బీఆర్ఎస్ చర్ల మండల యువజన అధ్యక్షుడు అంబోజి సతీష్



**చర్ల, ఆగస్టు 3(రన్ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపులో భాగమేనని బీఆర్ఎస్ చర్ల మండల యువజన అధ్యక్షుడు అంబోజి సతీష్ పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఒక మహిళను అడ్డుపెట్టుకుని ప్రజానాయకుడి గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. వాస్తవాలు వెలుగులోకి రాకముందే ఎవరినైనా దోషిగా చిత్రీకరిస్తూ ప్రచారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలతో తాత్కాలిక రాజకీయ ప్రయోజనం పొందవచ్చేమో గానీ, కాలమే వాటికి సమాధానం చెబుతుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని స్పష్టం చేసిన అంబోజి సతీష్, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలు జరగాలని, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. రేగా కాంతారావు వ్యక్తిత్వం, బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి దుష్ప్రచారం జరిగినా ప్రజల్లో తమ పార్టీకి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## రేగా కాంతారావును వెంటనే అరెస్ట్ చేయాలి

ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించాలని కాంగ్రెస్ నేతల డిమాండ్.



**బూర్గంపహాడ్ ఆగస్టు 2 రన్ న్యూస్ ప్రతినిధి.** ఒక యువతిని లైంగికంగా, మానసికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే అరెస్ట్ చేయాలని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కిషోర్ శివరాం నాయక్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో మండల పార్టీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహిళలపై అన్యాయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజాలు తేల్చాలని కోరారు. ఆరోపణలు రుజువైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకునేంతవరకు రేగా కాంతారావు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ నేత బర్ల నాగమణి అన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు నేను సైతం అంటూ పరిష్కరించిన మహిళా శక్తి అధ్యక్షురాలు హైమారెడ్డి.





**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 2.** మీ సమస్య మా పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం షామీర్పేట్‌బిడివిజన్ పరిధిలోని షామీర్పేట్ లో ఉన్నటువంటి రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మరియు జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ చొరవతో ప్రజల యొక్క సమస్యను పరిష్కరించడం జరిగింది.

## మంగపేట మండలంలో పెన్షన్ కొరకు దరఖాస్తులు

ఎంపీడీఓ భద్రు నాయక్



**మంగపేట, 03 ఆగస్టు (రన్ న్యూస్ )** మంగపేట మండల ప్రజలకు మండల ఎంపీడీఓ భద్రు నాయక్ మాట్లాడుతు మంగపేట మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలలో కేటగిరీల క్రింద పెన్షన్ కొరకు ఇంకా దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలి. వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, ఒంటరి మహిళల పెన్షన్, చేయూత పెన్షన్, ఆఖరి తేదీ సమయం 05.08.2026, సాయంత్రం 5:00 గంటల లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి లేదా నేరుగా మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మంగపేట నందు సమర్పించగలరు. నిర్ణీత తేదీ, సమయం లోపు దరఖాస్తులు సమర్పించని యెడల అవి పరిగణనలోకి తీసుకోబడవు. కావున అర్హులైన వారు వెంటనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి

: మచ్చ వెంకటేశ్వర్లు




**దుమ్ముగూడెం, ఆగస్టు 3(రన్ న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమరశంఖం పూరించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం దుమ్ముగూడెంలోని ఎలమంచిలి సీతారామయ్య భవన్‌లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సదస్సు కొమరం చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మచ్చ వెంకటేశ్వర్లుతో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. పద్మ, గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం పుల్లయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కులను బలహీనపరిచేలా 29 కార్మిక చట్టాల్లో మార్పులు చేశారని, దీనివల్ల ఎనిమిది గంటల పని హక్కు, ఉద్యోగ భద్రత, కనీస వేతన చట్టం, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కులు దెబ్బతింటాయని అన్నారు. రైతులు పండించే పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర కల్పించాలని ఎన్నోసార్లు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అలాగే అమెరికాతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు దేశ రైతాంగానికి నష్టం కలిగించే అవకాశముందని పేర్కొన్నారు. పత్తి, మొక్కజొన్న, పాడి ఉత్పత్తుల వంటి వ్యవసాయ రంగాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని పోలీసు స్టేషన్లు, జైళ్లు నిండేలా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్మన్ చంద్రయ్య, గిరిజన సంఘం నాయకులు సర్యం కోటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకులు బొల్లి సత్యనారాయణ, వీర్రాజు, కృష్ణవేణి, సీతమ్మ, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి చేయడం వాస్తవం.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 3.** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై ప్రభుత్వం ఒత్తిడి చేయడం వాస్తవం.నా దగ్గరికి వచ్చి అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు అని చెప్తే, న్యాయవాదులకు చెప్పి పరిష్కరించమని కోరాను విద్యాశాఖలో జరిగిన అవినీతిపై పెద్ది సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లాడు.కానీ పెద్ది సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరుసటి రోజే, ఆ కేసులో సుప్రీంకోర్టు ఈ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## ఉద్యమకారులకు గౌరవం ఇవ్వని మీరా మాట్లాడేది.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 2.** సాయన్న 5 సార్లు ఎమ్మెల్యే, అధికారంలో ఉండి కూడా పట్టించుకొని వ్యక్తులు మీరు!మీరా ప్రజా ప్రభుత్వంపై మాట్లాడేది! కవితమ్మ ఓడిపోగానే ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు, సంతోష్ రావు, దామోదరరావు, లకు రాజ్యసభ ఇచ్చారు. మరి అట్లాగే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఎందుకు ఇవ్వలేదు,2014 లో ఓడిపోయిన వెంటనే పెద్ది కి ఎందుకు ఇవ్వలేక పోయారు.పెద్దన్న ఎవరి ఇంటి మీదకు పోయి ఉద్యమంలో కాలు విరగ్గొట్టుకున్నాడో అతనికి 2018లో మంత్రి పదవి ఇచ్చి పెద్ది సుదర్శన్ రెడ్డి ని అవమానించింది మీ బారసా, కేసీఆర్ కదా? ఇప్పుడు ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది అని మాట్లాడం సిగ్గు చేటు, గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి, చనిపోయాక మీరెవరు అడగక పోగా ప్రభుత్వమే రాజకీయాలకు అతీతంగా, పెద్దన్న ఉద్యమకారుడిగా గౌరవించి అధికారిక లాంఛనాలతో నిర్వహించడం నర్సంపేట, తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు, ఉద్యమకారులకు ఏం చేసారో చెప్పుకునే మొహం లేక ప్రభుత్వం మీద సిగ్గుమాలిన విమర్శలు చేయడం సబబు కాదు. వరంగల్ లో మీ పార్టీ రజతోత్సవ సభ బాధ్యతలు పెద్ది సుదర్శన్ కి అప్పజెప్పి అప్పుల పాలు చేసి,అప్పు ఎగ్గొట్టి వెన్నుపోటు పొడిచారని మీ సొంత పార్టీ నేతలే అంటున్నారు అది నిజమేనా? పెద్ది మరణాన్ని రాజకీయం చేసింది మీరు – రాజకీయాన్ని పక్కన పెట్టీ గౌరవించింది రేవంత్ సర్కారు ఇది ముమ్మాటికి నిజం!.. నిజం!..

## ఘనంగా హిందీ ఉపాధ్యాయుడు పుట్టినరోజు వేడుకలు



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతి నిధి** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కాశిబుగ్గ లో గల చార్ బౌలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులు సిరివెళ్లి హరిప్రసాద్ సోమవారం జన్మదినాన్ని పురస్కరించుకుని టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.చార్బౌలి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో హరి ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది మధ్యలో కేక్ కట్ చేశారు.తదితర ఉపాధ్యాయులు హరి ప్రసాద్ కు పూల బోకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు పురస్కరించుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అంతరం చాక్లెట్లు మిఠాయిలు, పంచారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు పండ్ల పంపిణీ చేశారు.తదితర విద్యా సామగ్రిని బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను ప్రతిభవంతులుగా చేయడంలో కృషి చేశారని విద్యార్థుల పట్ల ఓర్పు వినయం,సహనం క్రమశిక్షణ,పట్టుదల కలిగిన ఉపాధ్యాయుడని తెలిపారు, పాఠశాల పనిలో కానీ పై అధికారుల చెప్పిన పనిని తూచా తప్పకుండా చేసేవారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యండి రఫీ ఉపాధ్యాయులు నర్సింగరావు,సుకన్య,వీణా అపర్ణా లక్ష్మీప్రసన్న ఉషా,మాధురి,రమేష్ శ్రీనివాస్, వినయ్ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జక్కి అశోక్ కుటుంబానికి రూ.2.01 లక్షల ఆర్థిక సహాయం బీటెక్ మిత్రులు



**కాశిబుగ్గ ఆగస్టు 03 (రన్ న్యూస్)** వరంగల్ కాశీబుగ్గ 20వ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు జక్కి అశోక్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా చిన్ననాటి స్నేహితులు, బీటెక్, క్లాస్‌మేట్స్ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అశోక్, దళిత బంధు పథకం ద్వారా సిమెంట్ దుకాణం నిర్వహించేవారు. అయితే వ్యాపారంలో అప్పులు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారు. అశోక్ కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు, క్లాస్‌మేట్స్ గత నెలలోనే రూ.75 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అమెరికాలో ఉన్న స్నేహితులు, కిట్స్ కళాశాల బీటెక్ మిత్రులు, స్థానిక స్నేహితులు కలిసి "స్నేహితుల దినోత్సవం "సందర్భంగా సోమవారం మరో రూ.2.01 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అశోక్ భార్య, కుమారుడికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల బీటెక్ మిత్రులు, కాశీబుగ్గ చిన్ననాటి స్నేహితులు, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఆర్టిఏ సభ్యుడు గోరంటల మనోహర్, రామకృష్ణ, చల్లా వేణుగోపాల్, ఊరుగొండ రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారికి జాక్కి అశోక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపిన నారు.